# మిసెస్.వనజ ..*.. మంత్రవాది మహేశ్వర్

పెళ్ళి చూపుల కార్యక్రమం జరుగుతోంది......

బి. ఎ. చదివిన వనజ పెళ్ళివారి ముందు తలవంచుకుని కూర్చోలేదు. చాలా బాగా కలిసిపోయి మాట్లాడేస్తోంది. అది పెళ్ళికొడుకు తల్లితండ్రులకు అదోలా అనిపిస్తోంది. క్రొత్త లేకుండా వనజ మాట్లాడేయటం అదీ అమ్మాయి మీద సదభిప్రాయం ఏర్పరచుకోలేక పోతోంది పెళ్ళికొడుకు తల్లి.... కులం గోత్రం అందం చందం లాంటివి తాము కోరుకున్న విధంగా వున్నాయని చూడడానికి వచ్చారు. అదీ కాకుండా పెళ్ళికూతురు తండ్రి రఘురామయ్య గారు తమ కుటుంబానికి ఎంతో కావల్సిన వారు. చక్కగా వాళ్ళది పెద్ద కుటుంబం..... నాలుగురాడపిల్లలు, ముగ్గురు మగపిల్లలు, ఇల్లు ఎప్పుడూ కళకళలాడు తూంటుంది. వనజ ముఖంలో కూడా లక్ష్మీదేవి కళ ఉట్టి పడుతోంది అయితే ఆ అమ్మాయి మాట తీరే నచ్చుటం లేదు కాబోయే అత్తగారైన అనసూయమ్మ గారికి

'భక్తి పాటలేమైనా వచ్చా' అనసూయమ్మ

పాట పాడి వినిపించింది వనజ.

పాడిన తరువాత పావుగంటదాకా ఆ భక్తి పారవశ్యంలో నే పడిపోయింది అనసూయమ్మ.

ఏమమ్మా ఉద్యోగం చేయాలనుకుంటున్నావా బి ఎ దాకా చదివావు కనుక అడుగుతున్నాను."

"మీ ఇష్టం – డబ్బు సర్దుకోవడం ఇబ్బందైనట్లయితే, మీరు చెబితే చేయడానికి సిద్ధంగా వున్నాను".

"అదేమిటమ్మా... ఆడపిల్లవి బయటికి వెళ్ళి మగాళ్ళతో పని చేయమని చెబుతామా".

తెల్లవారు ఝామునే లేచి చన్నీళ్ళు స్నానం చేసి, మడిబట్టలు కట్టుకుని.... పూజలు.... అవీ అంటూ ఏవేవో చెప్పుకుంటూ పోయింది అనసూయమ్మ ఆ తరువాత.

'అమ్మాయి ఉద్దేశ్యం చూస్తే ఒక ప్రక్క పెద్దలపట్ల గౌరవం కనిపిస్తోంది – అలాగని తన వ్యక్తిత్వం కనబడుతోంది. రేపు పెళ్ళయ్యాక ఆ వ్యక్తిత్వం మరికాస్త పెరిగిపోయి ఈ గౌరవం పోదు కదా" – అనుకుంది.

"ఏ విషయమో వెళ్ళి వ్రాస్తాం" అంటూ అంతా లేచారు.

వాళ్ళు వెళ్ళిన దగ్గర్నుంచీ ఉత్తరం గురించి ఎదురుచూస్తూనే వున్నారు రఘురామయ్య గారు.... ఆడపిల్లల తండ్రి ఆరాటం అలాగే వుంటుంది.

ఆ ఆరాటంతోటే భార్యతో అన్నారు – "ఏమిటే వాళ్ళింకా ఏ విషయమో వ్రాయలేదు. సంబంధం నచ్చక పోవడమంటావా కొంపదీసి".

"ఏమోనండి. నాకూ అదే అర్థంకావటం లేదు".

"ఏమిటి నాన్నా. ఇప్పుడు ఏం కొంపలంటుకు పోయాయని. వాళ్ళకి ఇష్టం లేనంత మాత్రాన నాకు పెళ్ళి జరుగకుండా పోతుందా".

"ఏమిటమ్మా ఆ మాటలు.... ఆడపిల్లవి అంత అహంకారం వుండకూడదు".

"నాది అహంకారంగానే కనబడుతుంది కానీ వాళ్ళు పాతికవేలు కట్నం అడగడం మీకు ఆశగా కనిపించటం లేదు".


"తప్పదమ్మా. ఆడపిల్లను మరో ఇంటికి పంపించటానికి –"

"ఏమిటి నాన్నా – వాళ్ళింటికి చాకిరి చేయడానికి వెడుతూ వాళ్ళకి ముట్టచెప్పడం".




బాంబినో ఒక అద్భుతమైన వెర్మిసెల్లిని. పరిశుభ్రమైన పద్ధతిలో అధునాతన ఇటాలియన్ యంత్రములతో తయారు చేయబడినది. మిక్కిలి ప్రొటీన్లు కలిగి యుండి క్రొవ్వు పదార్థములు లేకుండుటయే బాంబినో విశిష్టత. వండినప్పుడు కాని, తరువాత కాని ముద్దగా కాకపోవుటమే బాంబినో ప్రత్యేకత. నిమిషములలో బాంబినోతో ఎన్నో రకములైన, నోరూరించే వంటకాలు, ఫలహారాలు తయారు చేయవచ్చును. ఇంకా బాంబినోతో ఎంతో పొదుపు కూడా. నేడే వాడి చూడండి. మీకేతెలుస్తుంది.
బాంబినో ఉప్మా :–
బాంబినోను నేతిలో వేయించి ప్రక్కన పెట్టుకోండి. బాణలిలో 2 చంచాల నూనె వేసి కాచండి. దానిలో ఆవాలు, కరివేపాకు, పచ్చిమిర్చి, ఎండుమిర్చి వేసి అరనిమిషం వేయించండి. తర్వాత ఉల్లిపాయ ముక్కలు వేసి ముదరరంగు వచ్చేంత వరకు వేయించండి. తర్వాత వేడినీళ్ళు పోసి, బాంబినోను, ఉప్పును కలపండి. బాంబినో ఉడికేంత వరకు కలిపి మూత పెట్టండి. తర్వాత రుచికి నిమ్మకాయ రసం, క్రొత్తిమీరి కలిపి వేడి వేడిగా తీసుకోండి.
రుచిలో కమ్మదనం
ఖర్చులో పొదుపుతనం
అదే బాంబినో గొప్పతనం
ఉచితం
బాంబినో వంటల విధానం తెలిపే పుస్తకం, ప్రతీ బాంబినో డీలరు వద్ద.
బాంబినో
వెర్మిసెల్లిని
తీపైనా ఖారా అయిన బాంబినోతో రుచే రుచి!
IS:1485
ISI
VERMICELLINI
VERMICELLINI
ated/85-1

# ఇ·వేమన·పద్యాలు




సకల విద్యలందు సంపన్నులైయున్న
యట్టివారు చూడ నెపుడు చౌక
పెరటిచెట్టు మందు పరికింప మెచ్చరు
విశ్వదాభిరామ వినురవేమ

అలా అనకమ్మా– మంచి సంప్రదాయం అది వున్న కుటుంబం

'కావచ్చు నాన్నా కాలానుగుణంగా మనుషుల్లో మార్పురావాలి నేను మాట్లాడుతూ అవిడ్ని పరిక్షించాను నేను ఏదో ఎదిరిస్తున్నాను అన్న ధోరణిలో చూస్తోంది ఇక పెళ్ళి కొడుకు వాళ్ళెంత చెబితే అంత అన్నట్లు ప్రవర్తిస్తున్నాడు"

క్రొత్త కదమ్మా

మీరు అలాగే సమర్ధించండి నాన్నా నిన్ననే నేను ఉత్తరం వ్రాశానులేండి అతనికి"

'ఏమిటమ్మా నువ్వు వ్రాయడ మేమిటమ్మా

ఏం నాన్నా తప్పేముంది నా అభిప్రాయం

## మిస్ వనజ

వ్రాశాను దాంతో ఏకీభవించేలాగుంటే జవాబు వ్రాయమన్నాను'

'వాళ్ళు నీ గురించి చెడ్డగా అనుకోరు"

'ఒక వేళ నేను ఉత్తరం వ్రాసినందుకే వాళ్ళు చెడ్డగా అనుకునేంత సంస్కారులైతే నేనా పెళ్ళి చేసుకోను

'చేసుకోకుండా ఎలా బ్రతుకుతావు తండ్రికి కోపం వచ్చింది

ఉద్యోగం చేసుకుని బ్రతుకుతాను'

* * * * *

ఆ రోజే చలపతికి కవరొచ్చింది –

చలపతిగారికి

నమస్తే,

పెద్ద లేర్పాటు చేసిన పెళ్ళి చూపులయ్యాయి వాళ్ళ ఆలోచనలు, అభిప్రాయాలు వాళ్ళు వ్యక్తపరచారు. నా అభిప్రాయం చెప్పడానికి ఆ రోజున అవకాశం కలగలేదు అందుకే వ్రాస్తున్నాను

ఉద్యోగం మీరు అవసరం అనుకుంటే చేయడానికి నాకేం అభ్యంతరం లేదు –

తెల్లవారుఝామున లేవడం మడి, ఆచారం –కూడా నాకేం అభ్యంతరంలేదు–

ఉమ్మడి కుటుంబమైనా అడ్డు చెప్పను–

మీవాళ్ళధోరణి చూస్తే పరిమిత కుటుంబానికి అడ్డుచెప్పేలా కనిపిస్తున్నారు పెద్ద కుటుంబం అయితే ఇల్లు కళకళలాడుతుంది అన్నారు నాకు అది నచ్చదు అప్పుడెదురయ్యే సమస్యలు నాకు తెలుసు వాటిని మనమెదుర్కో వలసి వుంటుంది మన మెదుర్కో వలసిన సమస్యల గురించి మనమే ఆలోచించుకోవాలి. ఒక్కరి కంటే ఎక్కువ సంతానం నాకిష్టం లేదు మీరు అందుకు ఒప్పుకుంటే వారం రోజుల్లో మీ నుంచి అంగీకారం తెలపండి. లేకపోతే ఇష్టం లేనట్లే అని నేను భావిస్తాను– ఇలా ధైర్యం చేసి నేను వ్రాస్తున్నందుకు మరోలా భావించ రనుకుంటున్నాను

ఇట్లు
వనజ

* * * * *

వారం – పది రోజులు దాటిపోయింది

ఏ ఉత్తరం రాలేదు

తరువాత ఎప్పుడో ఎవరి ద్వారానో తెలిసింది వాళ్ళీమధ్యే మరో సంబంధం చూసుకుని వెళ్ళారని

రఘురామయ్య గారికి రెండు షాక్ తగిలే వార్తలు

ఒకటి తన రిటైర్మెంట్

రెండు అమ్మాయికి కుదిరి పోతుందనుకున్న పెళ్ళి కుదరక పోవడం

* * * * *

వనజ ఎంతో ఉత్సాహంగా వుంది ఆ రోజు – ఉదయం వచ్చిన పోస్టుకు

'ఏమిటమ్మా ఆ కవరు' నీరసంగా అడిగారు రఘురామయ్య

"బ్యాంక్ అపాయింట్ మెంట్ ఆర్డరు మన ఊర్లోనే రీజనల్ ఆఫీసులో పోస్టింగిచ్చారు. రేపే జాయినవుతాను" అంది

మరో ఇంటి బాధ్యతలు చూడాల్సిన వనజకు తన ఇంటి బాధ్యతలే అప్పజెప్ప బోతున్నందుకు బాధని పెంచింది రఘురామయ్య గారికి

ఆ కళ్ళజోడు వెనుక మెరిసిన కన్నీటి పొరను గుర్తించినా గుర్తించనట్లు నటించేసింది మిస్ వనజ ☐